# బదిలీ

పి. అరుణారవిశంకర్




"ఇదిగో భాయ్! నీకూ ఓ లెటర్ వచ్చింది"

తలవంచుకొని రాసుకుంటున్న నా ముందు ఓ కవరును పడేసి వెళ్ళిపోయేడు నా కొలీగ్ బ్రహ్మానందం

పెన్‌ని పక్కగా పెట్టి కవరు చించాను అది నా భార్య మాలతినించి వచ్చిన ఉత్తరం ఆ ఉత్తరంలో ఏం వుంటుందో నాకు తెలుసు.

"శ్రీవారికి,

నమస్కరించి వ్రాయునది పది రోజులనించీ మీ దగ్గరనుండి ఉత్తరంముక్క లేదు ఇంతకీ మీ ట్రాన్స్‌ఫర్ ఏమయ్యింది? వచ్చేట్టుగా వుందని రాశారు గదా? డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు బాగా తీవ్రంగా ప్రయత్నం చెయ్యండి ఈ విషయం గురించి నేను అంతగా మీకు చెప్పవలసింది ఏముంది? పిల్లల గొడవ మామూలే నేను చెప్పిన మాట వినటంలేదు నా ప్రాణాలు తీస్తున్నారు వెంటనే లెటర్ రాయండి వుంటాను మరి

మీ

మాలతి"

ఆ ఉత్తరాన్ని చదివి భారంగా నిట్టూర్చాను నా బొంద ట్రాన్స్‌ఫర్ అవదూ — చావదు — ఆ మధ్య విజయవాడకు ట్రాన్స్‌ఫర్ వచ్చేట్టుగానే అనిపించింది కాని మళ్లీ వెనక్కుపోయింది ఈ విషయం మాలతికి రాయలేకనే వూరుకున్నాను

నా భార్య మాలతి విజయవాడ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లో టైపిస్టుగా పనిచేస్తోంది నేను భాగ్యనగరంలో ఓ గవర్నమెంటాఫీసులో క్లర్కుగా చాకిరి చేస్తున్నాను మాకు ముగ్గురు పిల్లలు ఆ ముగ్గురు పిల్లలూ మాలతి దగ్గరే వున్నారు

భార్య వుండికూడా హోటలు తిండి తినవలసిన ఖర్మ పట్టింది నాకు మాకు మొదటి వాడు పుట్టేవరకూ ఇద్దరం ఒంగోలులోనే ఉద్యోగాలు వెలగబెట్టాము వాడు పుట్టిన పది నెల్లకు ట్రాన్స్‌ఫర్‌లు మొదలయినాయి అప్పటి నించి ఇంతవరకూ మళ్లీ ఇద్దర్నీ ఒక వూళ్లో వెయ్యలేదు 'భార్యాభర్తలిద్దరినీ కలిపి పుణ్యం పెట్టుకోండి బాబోయ్!' అని గవర్నమెంటువారికి ఎన్ని అర్జీలు పెట్టుకున్నా అవన్నీ బుట్టదాఖలు అవుతూనే వున్నాయి ఎప్పటికప్పుడు నన్ను బదిలీ చేస్తారనుకోవటం — చెయ్యకపోవడం ఈ రకంగా బాగా విసిగిపోయేను

పోనీ వారానికోసారి వెళ్లివద్దామా అంటే విజయవాడ అంత దగ్గర కాదు యాభై రూపాయలు చార్జీలు అవుతాయి నా జీతంలో సగం అందుకే పోతుంది అందుకే నెలకో రెండు నెల్లకో భార్యను, పిల్లలనూ తనివిదీరా చూసుకు వస్తున్నాను

మా ముగ్గురు పిల్లలూ — పిల్లలు కారు, పిడుగులు వాళ్ళకు నేనంటేనే కొంచెం భయం మాలతి అంటే అసలు లెక్కలేదు పోనీ వాళ్ళను నా దగ్గరే వుంచుకుందామంటే వాళ్ల సంరక్షణ అంత ఈజీ కాదు

"ఏమిటి భాయ్! అంత తీవ్రంగా ఆలోచిస్తున్నావ్ ఉత్తరం చేతిలో పట్టుకొని? ఏమిటి కథ?" నవ్వుతూ అడిగాడు బ్రహ్మానందం

"ఏముందోయ్ మామూలే! మా ఆవిడ నా ట్రాన్స్‌ఫర్ గురించి రాసింది ఏం చెయ్యాలో అర్థం కావటంలేదు" దిగులుగా అన్నాను

"ఒక పనిచెయ్ భాయ్! విజయవాడలో వున్న మన ఆఫీసునించి ఇక్కడకు ఎవరయినా ట్రాన్స్‌ఫర్ మీద రావాలనుకుంటున్నారేమో కనుక్కో అలాంటప్పుడు నీ పని సులభమవుతుంది" అన్నాడతను

నాకు ఆ ఆలోచన బాగానే వున్నట్లనిపించింది మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ ఐతే త్వరగా ఐపోయే అవకాశాలు బాగావున్నాయి

ఆ రోజునే మాలతికి ఓ ఉత్తరం రాశాను ఈ విషయం గురించి

రాశానేగానీ నాకు నమ్మకంలేదు విజయవాడ విడిచిపెట్టుకొని హైదరాబాద్ వరకు ఎవడొస్తాడు?

కాని నాలుగోరోజునే మాలతి దగ్గరినుంచి ఉత్తరం వచ్చింది గోపాలరావు అనే అతను హైదరాబాద్ రావాలని అనుకుంటున్నాడుట — నా కిష్టమయితే వెంటనే మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌కు అప్లికేషన్ పెట్టమనీ, తనుకూడా అప్లై చేస్తానన్నాడనీ రాసింది మాలతి

ఆ మరురోజునే నేను అప్లికేషన్ పెట్టాను మాలతికి జవాబు రాశాను

నా అదృష్టం పండింది పనులన్నీ చకచకా జరిగిపోయేయి నాకు విజయవాడకు ట్రాన్స్‌ఫర్ అయింది ఐతే మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ మాత్రం కాదు — గోపాలరావ్‌ని హైదరాబాద్ వెయ్యలేదు - ఒంగోలు వేశారు ఏదో ఒకటి — ట్రాన్స్‌ఫరయింది - అంతే చాలుననుకొని సంతోషంగా మాలతికి ఉత్తరం రాశాను త్వరలో బయల్దేరివస్తున్నానని మన కష్టాలు గట్టెక్కాయి మాలతీ అనీను

నేను మాలతికి ఉత్తరం రాసిన రోజునే నాకు మాలతి దగ్గర్నించి ఓ ఉత్తరం వచ్చింది ఆ ఉత్తరం చదివి తూలి పడబోయేను

"శ్రీవారికి నమస్కరించి వ్రాయునది మన కష్టాలు తీరిపోయాయి మంచి రోజులు వచ్చాయి నాకు హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫరయింది మీరు వెంటనే మీ ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్‌ని క్యాన్సిల్ చేసుకోండి. నేను వారం రోజుల్లో బయల్దేరి వస్తున్నాను"

ఇదీ ఉత్తరం

ఏం చెయ్యగలను? మళ్లీ విషయాన్ని

# పెట్రోలు కొరత: కార్లున్నవాళ్ల పాట్లు!

అమెరికా ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు ఆపివేసింది అమెరికాలో ప్రతి ఒక్కరూ రోజూ కనీసం మూడు మైళ్ళ మేరకైనా కార్ల డ్రైవింగు తగ్గించుకోగలిగినట్లయితే రోజుకి 7,00,000 పీపాల పెట్రోలు పొదుపు చేయవచ్చునని అం_నా

నేడు అమెరికన్లు చిన్నకార్లపై దృష్టి మళ్లించారు గృహాలలో కూడా ఇంధనం పొదుపు చేసుకొంటున్నారు పరిశ్రమలలో, ఆఫీసులలో ఇంధన వినియోగంలో వృథా కావటాన్ని నివారించటానికి కట్టుదిట్టమైన చర్యలు జరిపిస్తున్నారు

ఇప్పుడు అమెరికన్లు తమ వాహనాల వేగం తగ్గిస్తున్నారు ప్రయాణాలు **కూడా** తగ్గించుకొంటున్నారు అవసరమైతేనే కారు డ్రైవు చేస్తున్నారు చాలమంది **"పూల్ సిస్టమ్"** అనుసరిస్తున్నారు అంటే ఒకే ప్రాంతంలో నివసిస్తూ, ఒకేచోట పనిచేసేవారు ముగ్గురు - నలుగురు కలిసి ఒకే కారులో వెళ్లటం అలవాటు చేసుకొంటున్నారు పలువురు బస్సులలో, రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు [ఈ పద్ధతి మన దేశంలో కూడా వుంది -]

గత సంవత్సరం అమెరికన్ కారును వారానికి సగటున 190 మైళ్ళు డ్రైవ్ చేసేవారు కాగా, ఈ యేడు వారానికి సగటున 175 మైళ్ళు మాత్రమే డ్రైవ్ చేస్తున్నారు 1985 నాటికి గ్యాలన్ పెట్రోలుకి 27 5 మైళ్ళు డ్రైవ్ చేయటానికి వీలయ్యే ఇంధన పొదుపు ప్రమాణాలను కార్లలో ఏర్పాటు చేయాలన్న ఆలోచన జరుగుతున్నది ఇప్పటి ప్రమాణం గ్యాలన్‌కి 19 మైళ్ళు మాత్రమే

---

విన్నవించుకుంటూ ఓ అప్లికేషన్ పెట్టాను నాకు ట్రాన్స్‌ఫర్ వద్దని ఐనా నా మొర వినిపించుకున్న నాథుడే లేడు చచ్చినట్టు విజయవాడ వెళ్లవలసివచ్చింది — మాలతి పరిస్థితీ అంతే — హైద్రాబాద్ వెళ్లిపోయింది

మళ్లీ మా కథ మామూలే ప్రభుత్వంవారికి 'భార్యభర్తలను విడదీయకండి — పాపం కలిపి పుణ్యం కట్టుకోండి' అంటూ నా విన్నపాలు మొదలు

నా విన్నపాల కార్యక్రమం ఇలా కొనసాగుతూ వుండగానే ఓ నాలుగునెల్ల తర్వాత మాలతి ఉన్నట్టుండి పిల్లలతో పిడుగులాగా ఇంటిముందు ఆటో దిగింది

"ఏమిటి చిట్టీ! ఇలా వూడిపడ్డావ్? పండక్కి నేనే వద్దామనుకున్నాను" అన్నాను నవ్వుతూ

"ఇంకెక్కడికి వస్తారు? నేనే వచ్చేశాను!" అన్నది

"అంటే?"

త్వరలో
'దిగిరాని స్వర్గాలు'
సీరియల్!

## బదిలీ

"అంటే ఏముంది? వెధవ ఉద్యోగానికి నీళ్లొగిలి మరీ వచ్చాను"

"ఏమిటీ! రిజైన్ చేసి వచ్చావా?"

"అవును - చెయ్యక ఏం చావమంటారు? ఎన్నాళ్ళు ఇలా? మీరిక్కడ — నేనక్కడ — బతికినంతకాలం ఇంతేనా? మీరెప్పుడో ఇన్‌స్పెక్షన్‌కి వచ్చినట్టు నెలకో రెండు నెలలకో రావడం ఈ వెధవలు నన్ను చంపుకుతింటున్నారు నా ఎదురుగానే తాగిపారేసిన సిగరెట్టు పీకలు తెచ్చి ఆటలు ఆడుతున్నారు — తాగుతూ చిన్న చిన్న దొంగతనాలు కూడా మొదలుపెట్టారు ఒక్క వెధవకీ అక్షరాలు రావు మీరు సంపాదించే నాలుగు వందలూ చాలకపోయినా ఫర్వాలేదు ఇంట్లో కూర్చునే అప్పడాలు, వడియాలు చేసి నేనూ సంపాదిస్తాను అంతేగానీ, నేను మిమ్మల్ని వదలి వుండలేను" అని కళ్లనీళ్లు పెట్టుకుంది

మొదట్లో మాలతిమీద కోపం వచ్చినా తర్వాత ఆమె వాదన బాగానే వున్నట్లనిపించింది కానీ, గవర్నమెంటు ఉద్యోగాన్ని వదిలేసినందుకు బాధ కలిగింది గవర్నమెంటువాళ్లు నా మొర ఆలకించినట్లయితే ఇలా చెయ్యవలసివచ్చేది కాదుగదా అనుకున్నాను

ఏమయినా పిల్లల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని మాలతి తీసుకున్న నిర్ణయం సబబుగానే అనిపించింది ఒకందుకు సంతోషం కలిగింది — ప్రభుత్వంవారికి మమ్మల్ని కలపండి బాబోయ్ అంటూ నా విన్నపాల గొడవలేదు


మీలాంటి సమర్థులంతా చదివితీరాల్సిన 'అసమర్థునికథ' ఇందులోనే వుంది
అదిగాక రెండుడజన్ల ఇతరకథలు


ముళ్లపూడి వెంకటరమణ రచన
'రాజకీయ భేతాళ పంచవింశతిక' వెల రు. 8.00
1 రూపాయి తగ్గించి M.O. పంపితే పోస్టుఖర్చులు మేమేభరించి ఆ 1 రూపాయికి
వి.పి. పోస్టులో పంపగలము
నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2 గుంటూరు-2